స్మృతి సామర్థ్యం తగ్గుతుంది.. ప్రజ్ఞా వికాసం పెరుగుతుంది

నిన్నటి తరువాయి

కౌమార దశ నిర్వచనాలు

- కౌమార దశ ఒత్తిడి ప్రయాస కలత జగడాలతో కూడుకున్న దశ –స్టాన్లీహాల్
- వ్యక్తిలో శారీరక, మానసిక, లైంగిక, సాంఘిక ఉద్వేగాత్మక సమస్యలను ఎదుర్కొంటూ అధిగమిస్తూ సర్దుబాటు పొందే దశ – కోహ్లన్
- యవ్వనం సంకుచిత భావన, కౌమారం సమగ్రమైన భావన

శారీరక వికాసం

- 15 సం.ల వయస్సులో వయోజన దశలోని ఎత్తులో 90 శాతం కలిగి ఉంటారు.
- బాలికల్లో రుతుస్రావం, అండోత్పత్తి, బాలురలో ఇంద్రియ స్కలనం, శుక్రకణోత్పత్తి ప్రారంభమవుతుంది.
- బాలికల్లో గొంతు తియ్యగా, కీచుగా ఉంటుంది.
- బాలురలో గొంతు బొంగురుగా, దృఢంగా ఉంటుంది.
- గౌణ లైంగిక లక్షణాలు అభివృద్ధి చెందుతాయి.

సమస్యలు

- తమ శరీరంలో వచ్చే మార్పులను ఇతరులతో పోల్చుకొని వాటిలో హెచ్చుతగ్గులను చూసి ఆత్మన్యూనతకు లోనవుతారు.
- ముఖంపై మొటిమలు, మచ్చలు వంటివి రావడం వల్ల ఆందోళన చెందుతారు.

మానసిక వికాసం

- మానసిక వికాసం/ప్రజ్ఞావికాసం పతాక స్థాయికి చేరుకుంటుంది.
- విరోధ స్వభావాన్ని కలిగి ఉంటారు. విశ్రాంత సమయాన్ని ఒంటరిగా గడుపుతారు.
- పగటి కలలు కంటూ, ఏదో విషయం గురించి ఆలోచిస్తూ ఉంటారు.
- లైంగిక విషయాల మీద కుతూహలం చూపుతారు.
- భిన్న లింగ వ్యక్తులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తారు.
- మానసిక వికాసం 18 సం.ల వరకు జరిగి ఆ తర్వాత ఆగిపోతుందని మనో విజ్ఞాన శాస్త్రవేత్తల అభిప్రాయం.
- వయస్సు పెరుగుతూ ఉంటే మానసిక వికాసం వేగం తగ్గుతూ వస్తుంది.
- సమైక్య ఆలోచన, విభిన్న ఆలోచన, అమూర్త వివేచనం, ఏకాగ్రత, గ్రహింపు వంటి మానసిక ప్రక్రియలు బాగా పెంపొందుతాయి.

సమస్యలు: వాస్తవాలను విస్మరించి పగటి కలలు కంటూ ఊహాలోకంలో విహరిస్తారు.

- విద్యావ్యవస్థలో పోటీతత్వం వల్ల ఒత్తిడికి లోనవుతారు.

ఉద్వేగ వికాసం

- ఈ దశలో ఉద్వేగాలు, తీవ్రస్థాయిలో ఉంటాయి. అస్థిరతతో ఉంటారు.
- ప్రేమకోసం, త్యాగం అనేవి విపరీతంగా ప్రదర్శిస్తారు.
- ఎవరైనా విమర్శించినా, అపహాస్యం చేసినా తట్టుకోలేరు.
- నాయక నాయకి ఆరాధన భావన/ వ్యక్తిపూజ /హీరో వర్షిప్ కలిగి ఉంటారు.
- వీరిలో ఎక్కువగా మూడ్ మారిపోతూ ఉంటుంది.
- అభిమాన తారలను, క్రీడాకారులను ఆరాధించి అనుకరిస్తారు.
- జీవితం పట్ల భయాన్ని కలిగి ఉంటారు.
- ఈ దశలో వారు అటు చిన్న పిల్లలుగా, ఇటు వయోజనులుగా ఉండటం వల్ల ఒత్తిడికి గురవుతారు. ఇది సందిగ్ధ కాల దశ.

- ఈ దశ చివరికి ఉద్వేగ పరిపక్వతను పొందుతారు.

సమస్యలు

- ఈ దశలో ఉద్వేగాలు ఒకే రీతిలో ఉండక, తరచూ పెరుగుతూ, తగ్గుతూ ఉంటాయి.

సాంఘిక వికాసం

- సాంఘిక వికాసం అత్యున్నత స్థాయికి చేరుకుంటుంది.
- సమాజంలో ఎక్కువ గుర్తింపును కోరుకుంటారు.
- స్నేహబంధాన్ని విమర్శించే తల్లిదండ్రులను ఎదిరిస్తారు.
- ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వంటి సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు.
- తమను తాము తాదాత్మీకరణం చేసుకుంటారు.
- జీవిత విధానం ఏర్పడే దశ.

సమస్యలు

- సమాజంలోని సంప్రదాయాలను, కట్టుబాట్లను, ఆచారాలను, సాంఘిక నియమాలను విమర్శిస్తూ హద్దు మీరుతారు.

నైతిక వికాసం

- నైతిక వికాసం అత్యున్నత స్థాయికి చేరుకుంటుంది.
- తమ ప్రవర్తనను వారికి వారే నియంత్రించుకుంటారు.
- తమ సొంత అంతరాత్మను ఏర్పాటు చేసుకుంటారు.

సమస్యలు: 5 సం.లోపు పిల్లలు అబద్ధాలడటం తప్పు అని భావిస్తే, కౌమార దశలోని పిల్లలు కొన్ని సందర్భాల్లో అబద్ధం అవసరం అనుకుంటారు.

- పెద్దలు బోధించిన నీతి నియమాలను అతిక్రమిస్తారు.

భాషా వికాసం

- భాషా నైపుణ్యాలు బాగా అభివృద్ధి చెందుతాయి.
- ఈ దశ పూర్తయ్యేసరికి 40,000 పైన పదాలను తెలుసుకుంటారు.
- ఎదుటివారి మాటల్లో, నిందాస్తుతులను, వ్యంగ్యాన్ని అర్థం చేసుకుంటారు.
- కవితలు, వ్యాసాలు, కథలు రాస్తారు.

వయోజన దశ

సమస్యలు: వీరు కూడా వ్యంగ్యంగా మాట్లాడతారు

- ఈ దశ కాలం 18–40 సంవత్సరాలు
- పగటి కలలు మాని వాస్తవికతకు ప్రాధాన్యం ఇచ్చే దశ
- ఆరోగ్య విషయమై వ్యాకులత చెందే దశ
- స్మృతి సామర్థ్యం తగ్గే దశ
- పరిపూర్ణ, పరిపక్వ దశ
- శారీరక, మానసిక పెరుగుదల నిలిచిపోయే దశ.
- అనుభవాలు విస్తృత పరుచుకునే దశ
- సామర్థ్యాలన్నింటిలో పరిపూర్ణత ఏర్పడే దశ
- జీవితంలో స్థిరపడే దశ
- ఉద్యోగ పరంగా, జీవనం పరంగా మధ్య వయస్సులో అసంతృప్తికి, ఒత్తిడికి గురవుతారు. దీన్నే ERIK, JLINGER, VOID అన్నారు.
- మధ్య వయస్సులోని వారు, జీవిత చరమాంకం అయిన వృద్ధాప్యంలోని వారు ఏకాంతాన్ని అభిలషిస్తారు. – నార్మన్ విన్సెంట్ పీలే

శిశు వికాస సిద్ధాంతం

- శిశువు వికాసాన్ని అవగాహన చేసుకోవడానికి అనేక మంది మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు ఎన్నో విధాలుగా పరిశీలించి పరిశోధించి అనేక సిద్ధాంతాలను ప్రతిపాదించారు. వీటిలో ముఖ్యమైనవి
  1) సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతం
  2) నైతిక వికాస సిద్ధాంతం
  3) భాషా వికాస సిద్ధాంతం
  4) ఆత్మభావన సిద్ధాంతం
  5) మనోసాంఘిక వికాస సిద్ధాంతం

సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతం

- ప్రతిపాదించినది స్విట్జర్లాండ్‌కు చెందిన జీన్ పియాజే(1896–1980)
- ఈ సిద్ధాంతానికి గల మరొక పేరు జన్యుపర జ్ఞానార్జన సిద్ధాంతం.
- జెనీవా యూనివర్సిటీలో శిశు మనస్తత్వ శాస్త్ర ఆచార్యుడిగా పనిచేశారు.
- 22సం.లకే పీహెచ్‌డీ పట్టా పొందారు.
- ఫ్రాన్స్‌లోని బినే మానసిక ప్రయోగశాలలో పిల్లల ప్రజ్ఞ(తెలివి తేటలు) వెనుక దాగి ఉన్న అంశాల మీద పరిశోధన చేశారు.
- తన పిల్లలమీద పరిశోధనలు చేసి ఈ సిద్ధాంతాన్ని రూపొందించారు. సుమారు 25 గ్రంథాలు రచించారు.
- పిల్లల్లో ప్రజ్ఞాస్థాయి 'ఎంత ఉందో' తెలుసుకోవడానికి బినే పరిశోధనలు చేస్తే అది ఎలా ఏర్పడుతుందో తెలుసుకోవ డానికి పియాజే పరిశోధనలు చేశారు.
- తెలియని విషయాలను తెలుసుకోవడమే జ్ఞానం.
- వ్యక్తి తన గురించి తన చుట్టూ ఉన్న పరిసరాల గురించి తెలుసుకొని, అవగాహన చేసుకోవడమే – సంజ్ఞానం
- ప్రజ్ఞలో వికాసం జరగడమే సంజ్ఞానాత్మక వికాసం (ఇది మానసిక వికాసానికి చెందినది).
- శిశువు తన చుట్టూ ఉన్న ప్రపంచానికి అనుకూలంగా తనను తాను ఎలా మలుచుకుంటాడో, అలాగే తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకుంటాడో అనే దానికి ఇచ్చిన వివరణలే సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతం.
- వ్యక్తి తన పరిసరాలతో ప్రభావవంతంగా సర్దుబాటు చేసుకొని అనుసరించే సామర్థ్యమే ప్రజ్ఞ– పియాజే
- ఈయన బహుమతులు, పునర్బలనాలపై పిల్లల అభ్యసనం ఆధారపడుతుందనే వాదాన్ని వ్యతిరేకించాడు.
- ప్రతి శిశువు తన జీవనాన్ని సంజ్ఞానాత్మకతతో మొదలు పెట్టడు స్వయంగా కృత్యాలు చేయడం ద్వారా జ్ఞానాన్ని నిర్మించుకుంటారు. అందుకే ఇది నిర్మాణాత్మక ఉపగమంగా చెప్పబడింది.

స్కీమాటా

- పరిసరాలతో సర్దుబాటు చేసుకోవడం కోసం పిల్లలు, పెద్దలు ఉపయోగించుకొనే వారి మనస్సులోని సంజ్ఞానాత్మక నిర్మితులు ప్రవర్తనా నమూనాలే స్కీమాటాలు.
- స్కీమాటాలకు ఉదాహరణలు: శిశువు చనుబాలను తాగడం, చూడటం, తన్నడం, పట్టుకోవడం, కొట్టడం, పెదవులు తాకిన వస్తువులను పీల్చడం మొదలైనవి.
- ప్రతి శిశువు పుట్టుకతోనే కొన్ని స్కీమాటాలను పొంది ఉంటాడు. అయితే శిశువు తన పరిసరాలతో ప్రతిచర్యలు జరపడం వల్ల ఈ స్కీమాటాలలో మార్పు వస్తుంది. వయస్సు పెరిగే కొద్ది స్కీమాటాలు మారుతాయి. కాబట్టి ఈ స్కీమాటాలు మొదట ఇంద్రియ చాలక నమూనాలో ఉంటాయి. వయస్సు పెరిగే కొద్ది ప్రచాలకాలుగా పిలిచే మానసిక చర్యలతో కూడిన స్కీమాటాలు ఏర్పడతాయి.
- పరిసరాలతో ప్రత్యక్షంగా జరిగే పరస్పర చర్చ వల్ల ఏర్పడే స్కీమాటాలతో కూడినదే అనుకూలత. దీనిలో రెండు ప్రక్రియలుంటాయి.

ఎ) **సాంశీకరణం:** శిశువు పాత అనుభవాలతో కొత్త అనుభవాలను పోల్చుకోవడమే సాంశీకరణం/విలీనం

బి) **అనుగుణ్యం:** పరిసరాలతో శిశువు సర్దుబాటు చేసుకోవడమే అనుగుణ్యం

- సాంశీకరణం అనుగుణ్యంగా మారడమే సమతుల్యత
- సాంశీకరణం అనుగుణ్యంగా మారకపోవడమే అసమతుల్యత
- సాంశీకరణం అనుగుణ్యాల మధ్య ఘర్షణ లేకుండా చేసే స్థితే సమతాస్థితి.

వ్యవస్థీకరణం

- శిశువు కొత్త స్కీమాటాలను రూపొందించుకున్న తర్వాత వాటిని ఇతర స్కీమాటాలతో జతచేసి తిరిగి దృఢమైన పరస్పర సంబంధం గల సంజ్ఞానాత్మక వ్యవస్థను సృష్టించుకోవడమే వ్యవస్థీకరణం.

ఉదా: శిశువు పుట్టినప్పుడు ఒక్కొక్క జ్ఞానేంద్రియాన్ని ఉపయోగించి తర్వాత వయస్సు పెరిగిన కొద్ది అన్నింటిని కలిపి ఉపయోగిస్తాడు.

- పియాజే ప్రకారం సంజ్ఞానాత్మక వికాసం దశల క్రమంపై ఆధారపడుతుంది.
- ఇది పిల్లలందరిలో జరిగే ప్రక్రియే అయినప్పటికీ వారిలో వైయక్తిక భేదాలుంటాయి.
- శిశువులో సంజ్ఞానాత్మక వికాసం 16 సం.లకి పూర్తవుతుంది.
- సంవేదన, ప్రత్యక్ష భావనల ద్వారానే సంజ్ఞనాత్మక వికాసం జరుగుతుంది.
- సంజ్ఞానాత్మక వికాసం శిశువులో నాలుగు దశల్లో జరుగుతుంది.

1) జ్ఞానేంద్రియ/సంవేదన చాలక దశ :

- ఈ దశ కాలం 0–2 సం.లు. శిశువుకు భాష తెలియక పోవడం వల్ల పరిసరాలతో ఇంద్రియ చాలక పరస్పర చర్యలకే పరిమితం అవుతాడు.
- 1–4 నెలల కాలంలో తనకు ఆనందాన్ని తృప్తిని కలిగించే పనిని మళ్లీ మళ్లీ చేస్తాడు.
- శిశువులో ఊహించే సామర్థ్యం ప్రారంభమవుతుంది.
- 4–8 నెలల కాలంలో శిశువు దృష్టి తన సొంత శరీరం నుంచి వస్తువుల పైకి మారుతుంది.

ఉదా: శబ్దం చేసే ఏదైనా వస్తువును అది శబ్దాలను చేసేట్లు ఊపడం చేస్తాడు. తద్వారా ఊపే చలనాలను నేర్చుకుంటాడు.

- 8–12 నెలల కాలంలో శిశువు ప్రవర్తన ఉద్దేశపూర్వకంగా లక్ష్యం దిశగా సాగుతుంది.
- తన ఎదుట లేని వస్తువు, శాశ్వతంగా ఎక్కడో ఒక చోట ఉంటుందనే 'వస్తు స్థిరత్వ భావనను పొందుతాడు.
- 12–18 నెలల కాలంలో శిశువు వస్తువుల లక్షణాలను తెలుసుకోవడానికి యత్నదోష పద్ధతిని ఉపయోగిస్తాడు.
  - రకరకాల వస్తువులను పడేసి అవి చేసే శబ్దాల మధ్య భేదాలను గమనించి ఒక ఆటలా ఆనందిస్తాడు.
  - 18 –24 నెలల కాలంలో అంతర దృష్టి పద్ధతిని ఉపయోగించి పరిశీలించగలిగే కృత్యాల నుంచి ఆలోచన ద్వారా సమస్య పరిష్కారాన్ని ప్రారంభిస్తాడు.
- ఈ దశకు గల మరొక పేరు ప్రాక్ భాషా దశ.
- 10 నెలల వయస్సులో అహం కేంద్రీకృత భావన ఏర్పడుతుంది.
- పూర్వ/ప్రాక్ ప్రచాలక దశ
- ఈ దశ కాలం 2–7 సం.లు
- శిశువు అసాధారణ మానసిక సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు.
- శిశువు భాషను ఉపయోగించడం నేర్చుకొని చాల కాలకు బదులుగా ప్రచాలకాలు ఉపయోగిస్తాడు.
- శిశువు ఆలోచన చేయడానికి భాషను ఒక సాధనంగా ఉపయోగించుకుంటాడు.
- పియాజే ఈ దశను 2 అంతర దశలుగా విభజించాడు.
  1) పూర్వ భావనాత్మక దశ
  2) అతర్బుద్ధి దశ

టెట్/డీఎస్సీ ప్రత్యేకం
సైకాలజీ

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

విద్య, ఉద్యోగ సమాచారం

జూనియర్ అడ్వైజర్..

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** జూనియర్ అడ్వైజర్ (ఎన్విరాన్‌మెంట్ అండ్ ప్లాంటేషన్)
- **అర్హతలు, ఎంపిక తదితరాలు** వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 19
- **వెబ్‌సైట్:** www.nhai.gov.in

వెటర్నరీ స్టాఫ్

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)లో గ్రూప్ సీ నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** హెడ్ కానిస్టేబుల్ (వెటర్నరీ), కానిస్టేబుల్ (కెన్నెల్‌మ్యాన్)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** https://rectt.bsf.gov.in

ఐటీఆర్‌లో..

బాలాసోర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** జేఆర్ఎఫ్, రీసెర్చ్ అసోసియేట్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 12
- **వెబ్‌సైట్:** www.drdo.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- టెట్: సైకాలజీ, డీఎస్సీ: జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

సూర్యకిరణాల సాంద్రత ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?

1. **కింది వాటిలో ఖగోళ వస్తువులు?**
   ఎ) సూర్యుడు, చంద్రుడు
   బి) రాత్రి ఆకాశంలో మెరుస్తున్న వస్తువులు
   సి) భూమి డి) పైవన్నీ
2. **సౌరవ్యవస్థలోని శక్తి అంతటికీ మూలం?**
   ఎ) గ్రహాలు బి) ఉపగ్రహాలు
   సి) సూర్యుడు డి) ఉల్కలు
3. **సూర్యుడి నుంచి దూరంలో మూడోది, పరిమాణంలో 5వది అయిన గ్రహం?**
   ఎ) బుధుడు బి) శుక్రుడు
   సి) భూమి డి) కుజుడు
4. **భూమికి అతిథి?**
   ఎ) గ్రహాలు బి) ఉపగ్రహాలు
   సి) ఆస్టరాయిడ్స్ డి) ఉల్కలు
5. **కింది వాటిలో అంతర గ్రహాలు?**
   ఎ) బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు
   బి) బుధుడు, శుక్రుడు, భూమి, శని
   సి) బుధుడు, శుక్రుడు, భూమి, బృహస్పతి
   డి) బుధుడు, శుక్రుడు, భూమి, గురుడు
6. **సవ్య దిశ గ్రహాలు**
   ఎ) బుధుడు, శుక్రుడు
   బి) బుధుడు, భూమి
   సి) శుక్రుడు, ఇంద్రుడు
   డి) శుక్రుడు, వరుణుడు
7. **ఉపగ్రహాలు లేని గ్రహాలు**
   ఎ) బుధుడు, శుక్రుడు
   బి) బుధుడు, వీనస్
   సి) మెర్క్యూరీ, వీనస్
   డి) పైవన్నీ
8. **హేలి తోకచుక్క భవిష్యత్తులో ఏ సంవత్సరంలో కనిపిస్తుంది?**
   ఎ) 2059 బి) 2060
   సి) 2061 డి) 2062
9. **సూర్యుడు ఎలాంటి నక్షత్రం?**
   ఎ) మండే నక్షత్రం
   బి) ప్రధాన నక్షత్రం
   సి) మధ్యస్త నక్షత్రం
   డి) పైవన్నీ
10. **చంద్రుని భ్రమణ కాలం?**
    ఎ) 28 సెకన్లు బి) 28 రోజులు
    సి) 28 నిమిషాలు డి) 28 సం.లు
11. **ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?**
    ఎ) అనిమోమీటర్ బి) బారో మీటర్
    సి) ఎక్సోమీటర్ డి) థర్మామీటర్
12. **భూమి ఉపరితలం చేరుకున్న సౌరశక్తిని ఏమంటారు?**
    ఎ) సౌరపుటం బి) సౌర వికిరణం
    సి) సౌర స్థిరాంకం డి) సౌర తాపం
13. **సూర్యుడి నుంచి నిరంతరం వెలువడే శక్తి?**
    ఎ) సౌరపుటం బి) సౌర స్థిరాంకం
    సి) సౌర వికిరణం డి) సౌర ప్రభావం
14. **ఉష్ణోగ్రత విలోమం జరిగే ప్రాంతం?**
    ఎ) వేసవి కాలం రాత్రుల్లో
    బి) శీతాకాలం రాత్రుల్లో
    సి) వేసవికాలం ఉదయాల్లో
    డి) శీతాకాలం ఉదయాల్లో
15. **ముంబైలో 50 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉంటే మనిషి సాధారణ ఉష్ణోగ్రత కన్నా ఎంత ఎక్కువ?**
    ఎ) 12 డిగ్రీలు బి) 13 డిగ్రీలు
    సి) 14 డిగ్రీలు డి) 15 డిగ్రీలు
16. **ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన సంవత్సరం?**
    ఎ) 1991 బి) 1992
    సి) 1993 డి) 1994
17. **ఢిల్లీ కంటే సిమ్లాలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటానికి కారణం?**
    ఎ) ఎత్తు బి) సముద్ర ప్రభావం
    సి) అక్షాంశం డి) దూరం
18. **హైదరాబాద్ కంటే పనాజీలో ఉష్ణోగ్రత తక్కువగా ఉండటానికి కారణం?**
    ఎ) ఎత్తు బి) సముద్ర ప్రభావం
    సి) అక్షాంశం డి) దూరం
19. **భూమి గుండ్రంగా కాకుండా బల్లపరుపుగా ఉంటే వేడి ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?**
    ఎ) టోక్యో బి) సింగపూర్
    సి) జైసల్మీర్ డి) పైవేవీకాదు
20. **సూర్యకిరణాల సాంద్రత ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?**
    ఎ) చెన్నై బి) హైదరాబాద్
    సి) ఢిల్లీ డి) సిమ్లా
21. **సూర్యకిరణాలు నిట్టనిలువుగా పడే ప్రాంతం?**
    ఎ) వ్లాదివోస్టోక్ బి) సింగపూర్
    సి) అలస్కా డి) సైబిరియా
22. **పతన కోణం?**
    ఎ) వాతావరణాన్ని కిరణాలు తాకే కోణం
    బి) భూమిని కిరణాలు తాకే కోణం
    సి) ఆకాశాన్ని కిరణాలు తాకే కోణం
    డి) ధ్రువాలను కిరణాలు తాకే కోణం
23. **కింది వాటిని జతపరచండి?**
    1) అపహేళి రోజు ఎ) జూలై 4
    2) భూమధ్య రేఖపై సూర్యకిరణాలు లంబంగా ఏర్పడే రోజు బి) మార్చి 21
    3) ప్రపంచ పర్యావరణ దినం సి) జూన్ 5
    4) ప్రపంచ ఓజోన్ దినం డి) సెప్టెంబర్ 16
    ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4– డి
    బి) 1–ఎ, 2–సి, 3–బి, 4– డి
    సి) 1–ఎ, 2–డి, 3–బి, 4– సి
    డి) 1–ఎ, 2–బి, 3–డి, 4– సి
24. **కింది వాటిని జతపరచండి?**
    1) 0° వద్ద సూర్యపుటం ఎ) 100 యూనిట్స్
    2) 45 ఉత్తర జపాన్ వద్ద సూర్యపుటం బి) 75 యూనిట్స్
    3) 66 1/2° ఆర్కిటిక్ వలయం సూర్యపుటం సి) 50 యూనిట్స్
    4) 90° వద్ద సూర్యపుటం డి) 40 యూనిట్స్
    ఎ) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
    బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
    సి) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
    డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
25. **భూమి ఆల్బిడో?**
    ఎ) 20 శాతం బి) 30 శాతం
    సి) 40 శాతం డి) 50 శాతం
26. **ప్రపంచంలో కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతం?**
    ఎ) వ్లాదివోస్టోక్ (–89.2^oC)
    బి) వ్లాదివోస్టోక్ (–98.2^oC)
    సి) వ్లాదివోస్టోక్ (–78.2^oC)
    డి) వ్లాదివోస్టోక్ (–79.2^oC)
27. **ఉష్ణోగ్రత సమతుల్యతకు కారకం?**
    ఎ) సౌర వికిరణం
    బి) భూమి వికిరణం
    సి) భూ వికిరణం, సౌరవికిరణం
    డి) సౌరవికిరణం, భూ వికిరణం
28. **నీటి ఆవిరి నీరుగా, తుంపరగా, వడగండ్లుగా మార్పు చెందే ప్రక్రియ?**
    ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
    సి) బాష్పోత్సేకం డి) అవపాతం
29. **సూర్యుడిలో అత్యధిక పరిమాణంలో ఉన్న వాయువులు?**
    ఎ) హైడ్రోజన్ బి) హీలియం
    సి) ఎ, బి డి) ఏదీకాదు
30. **కింది వాటిని జతపరచండి?**
    1) 0^oC ఉష్ణోగ్రత ఎ) ఘనీభవనం
    2) మానవ శరీర ఉష్ణోగ్రత బి) 37^oC
    3) 100^oC ఉష్ణోగ్రత సి) మరగడం
    4) 0° కంటే కనిష్ఠ ఉష్ణోగ్రత డి) –373.16^oC
    ఎ) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
    బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    సి) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి
    డి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
31. **ఉష్ణోగ్రతను ప్రభావితం చేసే అంశాలు?**
    ఎ) అక్షాంశం బి) ఎత్తు
    సి) సముద్ర తీరం నుంచి దూరం
    డి) పైవన్నీ
32. **సరిగా జతపరచండి?**
    1) సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రత ఎ) ఫైరోమీటర్
    2) వాతావరణంలోని ఉష్ణోగ్రత బి) ఉష్ణ మాపకం
    3) వాతావరణంలోని కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రత సి) 6 గరిష్ఠ, కనిష్ఠ మాపకం
    ఎ) 1–ఎ, 2–బి, 3–సి
    బి) 1–బి, 2–సి, 3–ఎ
    సి) 1–ఎ, 2–సి, 3–బి
    డి) పైవేవీకాదు
33. **జతపరచండి?**
    సూర్యుడి నుంచి గ్రహించిన శక్తి శాతాలు
    1) భూ జల భాగాలు ఎ) 51 శాతం
    2) మేఘాలు బి) 3 శాతం
    3) వాతావరణం సి) 16 శాతం
    4) మేఘాలు పరావర్తన శక్తి డి) 20 శాతం
    ఎ) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    బి) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
    సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
34. **జతపరచండి?**
    అంతరిక్షంలోకి వెలువడిన శక్తి శాతం
    1) మేఘాలు, వాతావరణం ద్వారా ఎ) 64 శాతం
    2) సంవహన ప్రక్రియ ద్వారా బి) 7 శాతం
    3) భూమి ద్వారా సి) 6 శాతం
    4) మేఘాలు, వాతావరణం, బాష్పీభవనం ద్వారా డి) 23 శాతం
    ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    బి) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
    సి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
    డి) 1–డి, 2–ఎ, 3–సి, 4–బి
35. **పతనకోణం అత్యధికంగా జరిగే కాలం**
    ఎ) శీతాకాలం బి) వేసవి కాలం
    సి) వర్షాకాలం డి) పైవన్నీ
36. **వాతావరణం వేడికి కారకం?**
    ఎ) భూవికిరణం బి) సౌర వికిరణం
    సి) సౌరస్థిరాంకం డి) సౌరపుటం
37. **భూమి ఉపరితలం నుంచి ప్రతి 32 కి.మీ. ఎత్తుకు వెళ్లే కొద్ది 1^oC ఉష్ణోగ్రత తగ్గుతుంది కారణం?**
    ఎ) ఉష్ణోగ్రత విలోమం
    బి) సాధారణ ఉష్ణోగ్రత క్షీణత క్రమం
    సి) ఉష్ణోగ్రత సమతౌల్యత
    డి) ఏదీకాదు
39. **నీటిలో తేలే గ్రహం?**
    ఎ) శని బి) శుక్రుడు
    సి) కుజుడు డి) ఇంద్రుడు
40. **ప్లూటోను గ్రహ హోదా నుంచి తొలగించిన సంవత్సరం?**
    ఎ) 2004 బి) 2005
    సి) 2006 డి) 2007
41. **నక్షత్రాల చుట్టూ తిరిగేవి?**
    ఎ) కృష్ణబిలాలు బి) గ్రహాలు
    సి) పాలపుంత డి) పైవన్నీ
42. **సరిగా జతపరచండి?**
    వయస్సు సంవత్సరాలు
    1) భూమి ఎ) 450 కోట్ల సం.లు
    2) పాంజియా బి) 220 మిలియన్ సం.లు
    3) సౌరకుటుంబం సి) 4.6 బిలియన్ సం.లు
    4) విశ్వం డి) 1,370 కోట్ల సంవత్సరాలు
    ఎ) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    బి) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
    సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    డి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
43. **సౌరకుటుంబంలో అత్యధిక సాంద్రత గల గ్రహం?**
    ఎ) బుధుడు బి) శుక్రుడు
    సి) భూమి డి) కుజుడు
44. **సముద్ర మట్టం నుంచి 303 మీ. పైకి వెళ్లినా తగ్గే ఉష్ణోగ్రత?**
    ఎ) 0.8^oC బి) 1.8^oC
    సి) 2.8^oC డి) 3.8^oC
45. **ఉష్ణోగ్రతల పరంగా కర్కటక. మకర రేఖల మధ్య ప్రాంతం?**
    ఎ) ధ్రువ ప్రాంతం
    బి) సమశీతోష్ణ మండలం
    సి) ఉష్ణ మండలం
    డి) ఏదీకాదు
46. **సిమ్లా సముద్ర మట్టం నుంచి ఉన్న ఎత్తు?**
    ఎ) 200 మీటర్లు
    బి) 1,200 మీటర్లు
    సి) 2,200 మీటర్లు
    డి) 3,200 మీటర్లు
47. **వేడెక్కడానికి, చల్లబడటానికి ఎక్కువ సమయం తీసుకునేది?**
    ఎ) కొండలు బి) లోయలు
    సి) భూమి డి) సముద్రాలు
48. **సముద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం?**
    ఎ) కోల్‌కతా బి) పనాజీ
    సి) హైదరాబాద్ డి) కన్యాకుమారి
49. **జతపరచండి?**
    1) గ్రీన్‌హౌస్ ఎ) మొక్కల పెంపకం
    2) CO_2 బి) భూగోళం వేడెక్కడం
    3) పొగ, దూళి సి) సూర్యశక్తి పరావర్తనం
    4) సిక్స్ గరిష్ఠ, కనిష్ఠ డి) ఉష్ణమాపకం
    5) -88^oC ఇ) విపరీత చల్లదనం
    ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
    బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–ఇ, 5–డి
    సి) 1–ఎ, 2–బి, 3–ఇ, 4–సి, 5–డి
    డి) 1–ఎ, 2–ఇ, 3–సి, 4–డి, 5–బి
50. **బాగా చలిగా ఉండే ప్రదేశాల్లో కూరగాయలు, పండ్లు పండించడానికి నిర్మించేవి?**
    ఎ) హరిత గృహాలు
    బి) పెరటి తోటలు
    సి) పానీయ తోటలు
    డి) పైవన్నీ

డీఎస్సీ ప్రత్యేకం
జాగ్రఫీ

సమాధానాలు

1–డి	2–సి	3–సి	4–డి
5–ఎ	6–డి	7–డి	8–డి
9–సి	10–బి	11–డి	12–ఎ
13–సి	14–డి	15–బి	16–బి
17–ఎ	18–బి	19–డి	20–ఎ
21–బి	22–బి	23–ఎ	24–డి
25–బి	26–ఎ	27–డి	28–బి
29–సి	30–బి	31–డి	32–ఎ
33–సి	34–ఎ	35–ఎ	36–ఎ
37–బి	38–ఎ	39–ఎ	40–సి
41–బి	42–సి	43–సి	44–బి
45–సి	46–సి	47–సి	48–సి
49–ఎ	50–ఎ		

మస్తాన్ ఖాన్
విషయనిపుణులు
ఏకేఆర